జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 10, మే 2025
www.prajajyothinews.com

## ప్రతిభ చాటిన ఆదర్శ విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్





### ప్రపంచ సుందరిమణులను ఘనంగా స్వాగతించేలా

# పోచంపల్లిలో ఏర్పాట్లు

**- జిల్లా కలెక్టర్ హనుమంతరావు - ఏర్పాట్లను పర్యవేక్షించిన అధికార యంత్రాంగం**

భూదాన్ పోచంపల్లి, మే 09 (ప్రజాజ్యోతి) ఈనెల 15వ తేదీ సాయంత్రం ప్రపంచ సుందరి మణులు భూదాన్ పోచంపల్లిలోని టూరిజం పార్క్ చేనేత వస్త్ర పరిశ్రమ మ్యూజియంను తిలకించేందుకు పర్యటించనున్న నేపథ్యంలో శుక్రవారం రోజున రాష్ట్ర సంచాలకులు ఐఏఎస్ డాక్టర్ లక్ష్మి డిసిపి ఆకాంక్ష్ యాదవ్ అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వీరారెడ్డి లతో కలిసి ఏర్పాట్లను కలెక్టర్ పర్యవేక్షించి సంబంధిత అధికారులతో ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రపంచ ప్రఖ్యాత చేనేత గ్రామంగా యునెస్కో గుర్తింపు పొందినందున, ఇక్కడి సంస్కృతి సంప్రదాయాలతో మ్యూజియంను పచ్చదనంతో పూలమొక్కలతో అందంగా తీర్చిదిద్దుతామన్నారు. మ్యూజియంలో చూపరులను ఆకర్షించేలా చేనేత వస్త్రాల అందమైన ఫోటోలు ఏర్పాటు చేస్తామన్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను పుణికి పుచ్చుకున్న చేనేత వస్త్ర పరిశ్రమ ప్రపంచవ్యాప్తంగా ఆదరణ చురగొంటున్న తరుణంలో భూదాన్ పోచంపల్లి చేనేత పరిశ్రమ ఇకపై మరింతగా విశ్వ వ్యాప్తం కానున్నదని, విశ్వసుందరి మణులను సాదరంగా ఆహ్వానించేందుకు అందుకు తగినట్లుగా మర్యాదగా హుందాగా ప్రవర్తించేందుకు అన్ని చర్యలు తీసుకుం టున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా ముందుగా కోలాటంతో స్వాగతం పలుకుతామన్నారు. అనంతరం

## దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత



నాంపల్లి, మే,09(ప్రజాజ్యోతి): దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన శ్రీ సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీ రామచంద్రస్వామి ఆలయ స్థిర ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి కి దేవస్థానం కమిటీ చైర్మన్ కోట రఘునందన్, కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వా దాలు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన అలవ ర్చుకొని భక్తి మార్గం వైపు నడవాలన్నారు. స్వామివారి ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. అనంతరం నాంపల్లి తాజా మాజీ

## కాటమయ్య కిట్లతో సంపూర్ణ రక్షణ

**- ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి**

హాలియా,మే9(ప్రజా జ్యోతి) కల్లుగీత కార్మికులకు తాటి చెట్టు ఎక్కే సమయంలో కాటమయ్య కిట్లు ఎంతో రక్షణ కల్పిస్తాయని ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. శుక్రవారం హాలియా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని గీత కార్మికులకు ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి కాటమయ్య రక్షక కవచం కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాటమయ్య రక్షక కవచం కిట్ల వల్ల కల్లు గీత కార్మికులు చెట్ల పైకి వెళ్ళేటపడు ప్రమాదాల బారిన పడకుండా ఉంటారని వీటిని ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని దీనిని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కల్లు గీత కార్మిక సొసైటీ పరిధిలోని చెట్లపైకి ఎ



## లైసెన్స్ సర్వేయర్లు శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నాంపల్లి,మే,09(ప్రజాజ్యోతి): మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, పెద్దాపురంలో డిఆర్డిఏ ఆధ్వర్యంలో ఐకెపి సెంటర్ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రంలో సిబ్బందిని, రైతులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాలకు సమయా నికి లారీలు



## గణపతి ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడుగా యాట రామస్వామి ఏకగ్రీవం



**మునుగోడు, మే9 (ప్రజాజ్యోతి ):** మునుగోడు మండల కేంద్రంలో టాక్టర్ యూని యన్ అధ్యక్షునిగా టాక్టర్స్ ఓనర్స్ అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోబ డ్డారు. గతంలో పనిచేసిన అధ్యక్షుడు దుమ్మాటి శీను స్వచ్ఛందంగా తప్పుకోవడం తోటి యాట రామస్వామిని అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఎన్నికైన సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ట్రాక్టర్ ఓనర్ కు ఎలాంటి సమస్య ఉన్న ముందుండి నడుస్తానని పెరిగిన డీజిల్ ధరల ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని మైనింగ్ ఆఫీస్ విషయంలో కూడా టాక్టర్ ఓనర్లకు సరైన మద్దతు కిరాయిలు పెంచేంతవరకు మైనింగ్ ఆప్స్ దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు ఉపాధ్యక్షుడు య పల్ల యాదయ్య, కార్యదర్శి మేడం బోయిన స్వామి, కోశాధి కారి దొ టి రాజు, అసోసియేషన్ కమిటీ సభ్యులు జక్కల స్వామి, ఉడుత నాగరాజు, ఎర్ర స్వామి నరసింహ, దొమ్మాటి రమేష్, సంపంగి కోటి, సంపంగి వెంకటేష్, ఎన్నుకోబడ్డ ట్రాక్టర్ యూనియన్ సభ్యులకు ట్రాక్టర్ ఓనర్లు శాలువతో ఘనంగా సత్కరించారు

## అనంతగిరి మండల సిపిఐ ప్రధాన కార్యదర్శిగా ఎర్రసాని రవి ఎన్నిక

**అనంతగిరి,మే 9 (ప్రజా జ్యోతి)** అనంతగిరి మండల సిపిఐ ప్రధాన కార్యదర్శిగా ఎర్ర సాని రవిని అనంతగిరి మండల మహాసభల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రవి గతంలో ఏఐటీయూసీ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శిగా గత మూడు సంవత్సరాలుగా పనిచేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ అనంతగిరి మండలంలో కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి నాయకులను కార్యకర్తలను కలుపుకొని కృషి చేస్తానని తెలిపారు.



## ఈనెల 10న జనగాం సబ్ స్టేషన్ లో 3 గంటలు కరెంటు బంద్

**సంస్థాన్ నారాయణపురం, మే 09, (ప్రజాజ్యోతి) :** సంస్థాన్ నారాయణపురం మండలం జనగామ గ్రామములో ఉన్న 33/11 కేవీ విద్యుత్ సబ్టేషన్ లో మూడు గంటల పాటు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు మండల విద్యుత్ శాఖ ఏఈ దివ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్టేషన్లో విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ల మరమ్మత్తు కొనసాగుతున్నందున ఉదయం 9 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు మూడు గంటల పాటు విద్యుత్ సరఫరా ఉండదని వివరించారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఆమె కోరారు.

## ఘనంగా వాసవి క్లబ్ రీజనల్ సెక్రటరీ పైడిమర్రి రామారావు జన్మదిన వేడుకలు



**కోదాడ టౌన్, మే 9 (ప్రజా జ్యోతి):** వాసవి క్లబ్ రీజనల్ సెక్రటరీ పైడిమర్రి రామారావు జన్మదిన వేడుకలు శుక్రవారం కోదాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడకు విచ్చేసిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల్లా రామకృష్ణ తో కలిసి కేకుకు బదులుగా పుచ్చకాయను కోసి ఆనందోత్సవాల మధ్య రామారావుకు వాసవి క్లబ్ సభ్యులు,ఆర్యవైశ్య సంఘం నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# దామరచర్లలో విజయశ్రీ జ్యువెల్లర్స్ ను కొల్లగొట్టిన దొంగలు

### - 27 తులాల బంగారు నగలు అపహరణ





**మిర్యాలగూడ, మే 09,( ప్రజాజ్యోతి ):** నల్గొండ జిల్లా దామరచర్ల మండల కేంద్రంలో దొంగలు రెచ్చిపోయారు. నార్కట్ పల్లి – అద్దంకి రహదారిపై గ్రామం లోని ప్రధాన కూడలిలో నిత్యం రద్దీ గా ఉండే విజయశ్రీ జ్యువెల్లర్స్ లో గురువారం రాత్రి గుర్తుతెలియని దుండగులు షాపు షట్టర్ ధ్వసం చేసి 27 తులాల బంగారు నగలు ఎత్తుకెళ్ళినట్లు షాప్ యజమాని కాలే బ్రహ్మయ్య స్థానిక వాడపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై బాధితులు మాట్లాడుతూ గ్రామంలో ఈనెల 11వ తారీఖున జాతర మహోత్సవాలు ఉన్నాయి, దీనికి తోడు పెళ్ళిల్ల సీజన్ కావడంతో పెద్ద ఎత్తున నగలు తయారు చేసేందుకు ఆర్డర్స్ వచ్చాయని అన్నారు. ఈ నేపథ్యంలో యధావిధిగా రాత్రి 9:30 గంటల సమయంలో షాపు మూసివేసి ఇంటికి వెళ్లినట్లు తెలిపారు. కాగా గుర్తు తెలియని దుండగులు మొదటగా షాపు వెనుక వైపు ఉన్న వెంటిలేటర్ పగలగొట్టారని కానీ మధ్యలో తలుపు ఉండటంతో అటు నుంచి లోనికి ప్రవేశించటం కష్టంగా భావించి ఇనుప రాడ్ ఉపయోగించి ముందువైపు షట్టర్ ను ఒకవైపు ధ్వంసం చేసి లోనికి ప్రవేశించిన దుండగులు మూడు బాక్స్ లలో ఉన్న 27 తులాల బంగారు నగలను ఎత్తుకెళ్లిపోయినట్లు తెలిపారు. షాప్ లో సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ, దొంగలు తెలివిగా హార్డ్ డిస్క్ ను సైతం అపహరించకపోయినట్లు తెలిపారు. తెల్లవారుజామున మూడున్నర సమయంలో సీసీ కెమెరాల సిగ్నల్ సెల్ కు అందకపోవటంతో అనుమానం వచ్చి షాపు వద్ద పరిశీలించగా దొంగతనం జరిగినట్లు గ్రహించినట్లు తెలిపారు. ఈ విషయంపై వెంటనే పోలీసులకు సమాచారం అందజేయడం తో సంఘటన స్థలానికి చేరుకొన్న రూరల్ సి. ఐ. పి ఎన్ డి ప్రసాద్, వాడపల్లి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి లు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. విషయాన్ని ఉన్నతాధికారులకు చేరవేయడంతో నల్లగొండ నుంచి క్లూస్ టీం వచ్చి ఆదారాలు సేకరించారు. అనంతరం మిర్యాలగూడ డి.ఎస్.పి కె.రాజశేఖర్ రాజు చోరీ జరిగిన విజయశ్రీ జ్యువెలర్స్ ను పరిశీలించారు. సి సి పుటేజీ దొరకుండా హార్డ్ డిస్క్ ఎత్తుకెల్లడం పై ఇది అనుభవజ్ఞులైన పాత నేరస్తుల పనిగా ప్రాథమిక అంచనాకొచ్చినట్లు పోలీసులు తెలిపారు. ఆధారాల కోసం సమీపంలో ని షాపు ల సిసి పుటేజీ పరిశీలించి వివరాలు సేకరిస్తున్నట్లు సి.ఐ. పిఎన్ డి ప్రసాద్ తెలిపారు . ఈ సంఘటనపై షాప్ యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వాడపల్లి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. కాగా దామరచర్ల లో ప్రధాన రహదారి పై రద్దీ గా ఉండే బంగారం షాపులోనే దొంగతనం జరగటం పై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొద్దిరోజుల క్రితం ఇదే రహదారి పక్కనున్న ఏటీఎం ను దొంగలు కొల్లగొట్టి దాదాపు 27లక్షలు ఎత్తుకెళ్లిన విషయం గమనార్హం. ఇంతవరకు ఆ కేసు చిక్కుముడి వీడక పోగా తిరిగి భారీ ఎత్తున బంగారం కొల్లగొట్టి దొంగలు పోలీసులకు సవాలు విసిరినట్లు అయిందని ప్రజలు చర్చించుకుంటున్నారు.



# దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత

### - మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**నాంపల్లి, మే,09(ప్రజాజ్యోతి):** దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన శ్రీ సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీ రామచంద్రస్వామి ఆలయ స్థిర ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి కి దేవస్థానం కమిటీ చైర్మన్ కోట రఘునందన్, కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకొని భక్తి మార్గం వైపు నడవాలన్నారు. స్వామివారి ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. అనంతరం నాంపల్లి తాజా మాజీ జెడ్పిటిసి సభ్యులు ఏవి రెడ్డి మాతృమూర్తి నరసమ్మ మృతి చెందగా మండలంలోని పసునూరు శివారులోని వ్యవసాయ క్షేత్రంలో ఏవి రెడ్డిని పరామర్శించి, మృతురాలు చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, మాజీ కిసాన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంభం కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, రాష్ట్ర నాయకులు గజ్జల శివారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ మండల నాయకులు పెద్దిరెడ్డి సంజీవరెడ్డి రాజు, స్థానిక తాజా మాజీ వైస్ ఎంపీపీ పానగంటి రజినీ వెంకన్న గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పానగంటి వెంకటయ్య గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి, దేవస్థాన కమిటీ ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి ఆనంద్ కుమార్, మూడు రోజుల పాటు దేవస్థాన సన్నిధిలో భక్తులకు అన్నప్రసాద వితరణ దాత కుంభం మదన్ గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు, నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ చాటిన ఆదర్శ విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ, మే 09,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ) శుక్రవారం ఇటీవల విడుదలైన టెన్త్, ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రతిభ చాటిన దామరచర్ల మండలంలోని బొత్తలపాలెం ఆదర్శ పాఠశాల విద్యార్థులను అభినందించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపిసి లో 912 మార్కులు సాధించిన జటావత్ రాజేశ్వరి, బైపిసి ప్రథమ సంవత్సరంలో 430 మార్కులు సాధించిన పోలేపల్లి సౌశీల్యా రాణి, వీరితోపాటు పదవ తరగతిలో 507 మార్కులు సాధించిన జాల విష్ణు, 505 మార్కులు సాధించిన జాల విశాల్ లను ప్రత్యేకంగా అభినందించి శాలువాలతో సత్కరించారు. రాష్ట్ర, జిల్లా స్థాయి మార్కులతో ఇంటర్మీడియట్ లో, పదవ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల ప్రిన్సిపల్ పోతురాజు నరహరి అధ్యాపక బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. ప్రభుత్వ విద్యను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. వాటిని ఉపయోగించుకొని విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు నిరంతరం విద్యార్థులను పర్యవేక్షించి ప్రతిభ ను వెలుగులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు ధీరావత్ రవితేజ, ఉపాధ్యాయులు భాస్కర్, రాజు, రాము, శ్రీను నాయక్, హుస్సేన్, బాబ్లు, యాదగిరి,కవిత, అనిత, దుర్గ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే మందుల సామెల్ కు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**- పలుచోట్ల కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్న కార్యకర్తలు**





**తుంగతుర్తి, మే 9,(ప్రజా జ్యోతి):** తుంగతుర్తి నియోజకవర్గంలో శుక్రవారం స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ పెళ్లిరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, రేగటి రవి ఎమ్మెల్యేను ఆయన నివాసంలో కలిసి ఎమ్మెల్యే దంపతులను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆ పుణ్య దంపతులకు పట్టు వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే చేస్తున్న సేవలు మరువలేనివని పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజాభిమానం చూరగొన్న నేతగా అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు. అనంతరం ఎమ్మెల్యేకు మిఠాయిలు తినిపించిన వారు కార్యకర్తలకు స్వీట్లను పంచి పెట్టారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రేగటి వెంకటేష్, దాసరి శ్రీను, కందుకూరి లక్ష్మయ్య తోపాటు పార్టీ నాయకులు, తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# భీమిరెడ్డి పోరాట చరిత్ర మరువలేనిది



**తుంగతుర్తి, మే 9,(ప్రజా జ్యోతి):** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు భీమిరెడ్డి నరసింహారెడ్డి చేసిన సాయుధ పోరాట చరిత్ర మరువలేనిదని,భీమ్ రెడ్డి నరసింహారెడ్డి సేవలు సూర్యచంద్రులు ఉన్నంతవరకు చిరస్థాయిగా నిలుస్తాయని ఎంసిపిఐయు జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్దికాయల అశోక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో భీమ్ రెడ్డి నరసింహారెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా వారి అభిమానులు తాటికొండ సీతయ్య, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పూసపల్లి యాదగిరి ల సహకారంతో,పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నజీర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్మారక స్థూప ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ అతి పెద్ద ప్రజాయుద్ధం,పీడిత తాడిత జన విముక్తి కోసం,గడిని విడిచి గన్ను పట్టిన త్యాగధనుడు,అసమాన ధైర్యసహసాలతో ఆరంభం నుండి అంతం వరకు పోరాడి,నైజాం పాలనకు గోరి కట్టి,రజాకారుల దౌర్జన్యాలకు పాడెకట్టి,వందలాది గ్రామాలను విముక్తి చేసి,వేలాది ఎకరాల భూములను పేద ప్రజలకు పంచిన వీరుడు,అణగారిన వర్గాల ఆత్మ బంధువు,అలు పెరుగని యోధుడు,అవినీతి మరక అంటని మహా నాయకుడు,మడమ తిప్పని మహాయోధుడు,గడీల దొరలను గడగడలాడించిన,చెక్కుచెదరని ఉక్కుమనిషి,విసుకు చెందని... విరామము ఎరుగని,విప్లవ వీరుడు అస్తమించిన ఎర్ర సూర్యుడు భీమ్ రెడ్డి నరసింహారెడ్డి అన్నారు. ఆంధ్ర మహాసభ సభ్యునిగా జీవితం ప్రారంభించిన భీమ్ రెడ్డి,ఆ తర్వాత కమ్యూనిస్టుగా మారారు. 20 ఏళ్ల వయసులోనే స్వగ్రామంలో వేట్టి చాకిరికి వ్యతిరేకంగా ఉద్యమించి అరెస్టయ్యారు. అక్రమ లెవి వసూళ్లకు వ్యతిరేకంగా పాదయాత్ర చేసి నిర్బంధానికి గురయ్యారు. భూస్వాములను ఎదిరించి పేదల పక్షపాతిగా నిలిచిన భీమ్ రెడ్డి ఎందరో యువకులకు సాయుధ శిక్షణ ఇచ్చి వారిని పోరాటపందావైపు నడిపారు. దున్నే వాడిదే భూమి అనే నినాదంతో అనేక గ్రామాలలో భూ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. 1952లో సూర్యాపేట నుండి 1957 లో నాగారం నుండి అసెంబ్లీకి మిర్యాలగూడ పార్లమెంటుకు 1971,1984,1991 లో ఎన్నికైనారు. ప్రజల సమస్యను తన సమస్యగా భావించి ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండేవారు. బీబీనగర్ నుండి రామన్నపేట,చిట్యాల నుండి మిర్యాలగూడ మీదుగా నడికుడి వరకు రైలు మార్గాన్ని పోరాడి సాధించిన మహనీయుడు భీమ్ రెడ్డి నరసింహారెడ్డి అన్నారు. ఎడారిగా మారిన వరంగల్,నల్గొండ, ఖమ్మం జిల్లా బీడు భూములకు గోదావరి జలాలే శాశ్వత పరిష్కారంగా,ప్రజలకు త్రాగునీరు, పంట పొలాలకు సాగునీరు అందించాలని 1996 మార్చి 6న శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువకు తిరుమలగిరి ప్రగతినగర్ వద్ద స్వయంగా శంకుస్థాపన చేయించి పార్లమెంట్లో బడ్జెట్ కేటాయించి,వృద్ధాప్యంలో సైతం గోదావరి నీటి కోసం పోరాటం చేసిన త్యాగజీవి ధన్యజీవి నీతిమంతుడు భీమ్ రెడ్డి నరసింహారెడ్డి అన్నారు. భీమ్ రెడ్డి నరసింహారెడ్డి సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం రాష్ట్రపతి అవార్డు ప్రధానం చేసింది. సుదీర్ఘ రాజకీయ రంగంలో ఉండి రాష్ట్ర ప్రజలకు సేవలు అందించినందుకు గవర్నర్ ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లచే అనేక సార్లు సన్మానం పొందారు. బి ఎన్ జీవితాంతం నీతి నిజాయితీ విలువలతో కూడిన రాజకీయ జీవితం గడిపి ప్రజల మనసులో సుస్థిర స్థానం ఏర్పరచుకున్నారు. నేటితరం నాయకులకు ఆదర్శప్రాయంగా నిలిచారు. ఒక పార్టీకి నాయకునిగా ఉన్న భీమ్ రెడ్డి ఇతర పార్టీ రాజకీయ నాయకులను ఏనాడు వ్యక్తిగత ద్వేషంతో చూడలేదన్నారు .భీమ్ రెడ్డి సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీరాంసాగర్ రెండో దశ కాల్వకు భీమ్ రెడ్డి పేరు నామకరణం చేయాలని హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై బీఎన్ విగ్రహం ఏర్పాటు చేయాలని పాఠ్యపుస్తకాలలో భీమ్ రెడ్డి జీవిత చరిత్రను పొందుపరచాలని పలువురు సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ తాటి విజయమ్మ, బిఆర్ఎస్ జిల్లా నాయకులు రాములు గౌడ్, మల్లు కపోతం రెడ్డి, మాజీ జెడ్పిటిసి జీడి బిక్షం, ఏపూరి సోమన్న,కొత్తగట్టు మల్లన్న, వరికుప్పల వెంకన్, బి.యన్ రెడ్డి అభిమానులు,వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## చైన్ స్నాచింగ్ చేసిన మహిళ అరెస్ట్

**నేరేడుచర్ల,మే 09(ప్రజా జ్యోతి):** మహిళ మెడలోంచి చైన్ చోరీ చేసిన మహిళ దొంగని శుక్రవారం అరెస్ట్ చేసినట్లు సిఐ చరమంద రాజు తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం గురువారం నేరేడుచర్ల మున్సిపాలిటీలో గ్రంథాలయం బజార్ కి చెందిన గుండా చంద్రకళ తన ఇంట్లో సాయంత్రం ఒంటరిగా ఉండగా శివాజీ నగర్ కి చెందిన అమరారపు మంజుల మంచి నీళ్ళు కావాలని అడగగా చంద్రకళ తీసుకొని వస్తున్న క్రమంలో ఆమె మెడలోంచి రెండు తులాల బంగారపు తాడు లాక్కొని పారిపోవటం జరిగింది. విషయం తెలుసుకున్న పోలీసులు శుక్రవారం నేరస్థురాలు పట్టణ శివారులో గల బస్టాండ్ వద్ద ఉండగా పట్టుకొని తన వద్ద ఉన్న తాడుని రికవరీ చేసి రిమాండ్ కి తరలించినట్టు తెలిపారు. ఈ కేసును చేదించిన ఎస్ఐ ఎ.రవీందర్ మరియు సిబ్బంది వీరాంజనేయులు,బండి వెంకన్న, విష్ణు,శ్రీలత,సురేష్ లను సిఐ ప్రశంసించారు.

## టీయుడబ్ల్యూజే(హెచ్-143) మండల నూతన కార్యవర్గం ఎన్నిక



**చిట్యాల మే 09 (ప్రజా జ్యోతి)** చిట్యాల మండల టీయుడబ్ల్యూజే (హెచ్-143)నూతన కార్యవర్గాన్ని శుక్రవారం జరిగిన ఆసంఘం సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చిట్యాల మండల అధ్యక్షుడిగా కారంపూరి మధు (హెచ్ఎం టీవీ),ఉపాధ్యక్షుడుగా బొడిగె విజయ్ కుమార్ (వార్త రూరల్), ప్రధాన కార్యదర్శిగా వాసా రామ్మోహన్ (వార్త టౌన్),కోశాధికారి గా చెన్నోజు చంద్రశేఖర్ (ప్రజాజ్యోతి) కార్యదర్శిగా అంతటి శ్రీను (టీవీ9) లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక కార్యక్రమానికి పరిశీలకులుగా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బుస్సా శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు మూడ వేణు,చిర్రబోయిన మల్లేష్, నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్ము యాదగిరి లు వ్యవహరించారు. ఈ సందర్భంగా పరిశీలకులు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు యూనియన్ బలోపేతానికి నూతన కార్యవర్గం కృషి చేయాలని కోరారు. అనంతరం నూతన అధ్యక్షుడు మధు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ యూనియన్ ని అందరి సహకారంతో బలోపేతం చేస్తామని తెలిపారు. ఎన్నికకు సహకరించిన యూనియన్ ప్రతినిధులకు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని జిల్లా ప్రతినిధులు శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు జిట్టా నరేష్,కొల్లోజు శ్రీకాంత్,మెండె వెంకన్న,రేగొండ వేణుమాధవ్,గుండ్లపల్లి వెంకన్న,చెరుపల్లి శ్రీనివాస్, మూడ వెంకటాద్రి,కాలిన శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండో కలర్ బెల్ట్ ల అందజేత



**చిట్యాల మే 09 (ప్రజా జ్యోతి):** చిట్యాల పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్ ఆవరణలో శుక్రవారం తైక్వాండో కలర్ బెల్ట్ పరీక్షలను శిక్షకులకు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు బెల్ట్ లను మాస్టర్ పట్టెడ సుధాకర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ పొందిన క్రీడాకారులు రాబోయే పోటీ పరీక్షలలో విజయం సాధించాలన్నారు. బెల్టులు పొందిన క్రీడాకారులు నిరంతర సాధనను కొనసాగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్లో బెల్ట్ లను 03, గ్రీన్ బెల్ట్ లను 04, బ్లూ బెల్లను 02, రెడ్ బెల్ట్ లను 01 సాధించారు. ఈ కార్యక్రమంలో కోచ్ పణింద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు సమ్మర్ అలవెన్స్ పథకాన్ని పునరుద్ధరించాలి



**వలిగొండ మే09(ప్రజాజ్యోతి న్యూస్) :** మహాత్మాగాంధీ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు వేసవి కాలం సందర్భముగా సమ్మర్ అలవెన్స్ పునరుద్ధరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని గురునాథ్ పల్లి గ్రామంలో ఉపాధి కూలీలతో మాట్లాడుతూ ప్రభుత్వం వేసవి కాలం దృష్ట్యా సమ్మర్ అలవెన్స్ ను రద్దు చేసిందని, వెంటనే కూలీలను దృష్టిలో పెట్టుకుని సమ్మర్ అలవెన్స్ పునరుద్ధరించాలని అన్నారు. కూలీలకు పనులు చేసే చోట కనీస వసతులు కల్పించాలని అన్నారు. ఈ నెల 20 న ఉపాధి హామీ చట్ట రక్షణకై నిర్వహించనున్న దేశ వ్యాప్త సమ్మెకు కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తోట భాస్కర్, తోట అమరేందర్, బద్దుల పాపయ్య,జక్క యాదయ్య, దొడ్డి స్వామి,ఏనుగుల శ్రీశైలం,తోట నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# లైసెన్స్ సర్వేయర్లు శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం



**యదాద్రి,భువనగిరి మే9(ప్రజాజ్యోతి)** లైసెన్సు సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ యం.హనుమంత రావు ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు మీసేవ కేంద్రాల ద్వారా లైసెన్స్ సర్వే శిక్షణ కార్యక్రమానికి ఈనెల 17వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అభ్యర్థులు ఇంటర్మీడియట్ (గణిత శాస్త్రం)ఒక అంశంగా ఉండి కనీసం అరవై శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఐటిఐ నుండి డ్రాఫ్ట్ మన్ (సివిల్), డిప్లమా సివిల్, బీటెక్ సివిల్ లేదా ఇతర సమానమైన విద్యా అర్హత కలిగి ఉండాలి. శిక్షణ ఫీజు ఓసి అభ్యర్థులకు రూ. 10,000/- లు,బీసీ అభ్య ర్థులకు రూ. 5,000/- లు, ఎస్సీ /ఎస్టీ అభ్యర్థులకు రూ. 2,500/- చొప్పున చెల్లించాల్సి ఉంటుందన్నారు.ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రంలో మొత్తం 50 పని దినాలలో,తెలంగాణ అకాడమీ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు.అభ్యర్థులు మీసేవ కేంద్రాల ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.మరిన్ని వివరాలకు జిల్లా భూమి,రికార్డుల కార్యాలయం,కలెక్టరేట్, యదాద్రి భువనగిరి జిల్లా సెల్ నెంబర్లు 9177773713: 9640043847 లకు సంప్రదించాలని సూచించారు.

## ఇండియన్ ఆర్మీకి సంగీభావంగా ర్యాలీ నిర్వహించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి




**భువనగిరి,మే 9(ప్రజాజ్యోతి)**పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్ కు శ్రీకారం చుట్టిన నేపథ్యంలో భారత సైన్యానికి మద్దతుగా సంఘీభావంగా భువనగిరి పట్టణంలోని ప్రిన్స్ కార్నర్ నుండి గాంధీ పార్క్, మీదుగా,అంబేద్కర్ చౌరస్తా వరకు సంఘీభావ ర్యాలీ నిర్వహించిన భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు,పాకిస్తాన్ ఉగ్రవాదులు కాశ్మీర్ పై దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అదే విధంగా ఆపరేషన్ సిందూర్ ద్వారా,భారత సైన్యం పాకిస్తాన్ పై చేసే యుద్దానికి,భారత సైనికులకు సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు.అలాగే ఇటువంటి ఉగ్ర దాడులు మరల పునరావృతం కాకుండ ఉగ్రవాదం,అంతమయ్యే వరకు యుద్ధం కొనసా గించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో పీసీసీ డెలిగేట్ తంగెల్లపల్లి,రవికుమార్ మాజీ మున్సిపాలిటీ చైర్మన్ పోతంశెట్టి వెంకటేష్వర్లు పీసీసీ ప్రధానకార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్,టీపీసీసీ మైనారిటీ విభాగం,ప్రధాన కార్యదర్శి రఫీయొద్దీన్ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేష్ మాజీ కౌన్సిలర్ ఈరపాక వెంకటేష్,సలావొద్దీన్ శేక్ షానుర్,మైనారిటీ విభాగం మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహ స్వామి జయంతి ఉత్సవాలకు ఆహ్వానం



**చివ్వెంల మే 09(ప్రజా జ్యోతి):** ఉండ్రుగొండ లక్ష్మీ నరసింహ స్వామి జయంతి ఉత్సవాలకు హాజరుకావాలని కోరుతూ సూర్యాపేట ప్రిన్సిపల్ డిస్టిక్ సెషన్స్ జడ్జి పి. లక్ష్మీ శారద కు ఉత్సవాల ఆహ్వాన పత్రిక ను ఆ దేవాలయ అధ్యక్షులు చకిలం కృష్ణారావు శుక్రవారం జడ్జి కార్యాలయంలో అందజేశాం. చివ్వెంల మండలం ఉండ్రుగొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జయంతి పురస్కరించుకొని ఈ నెల 10న రథోత్సవం ,11 జయంతి వేడుకలు 12న పౌర్ణమి సందర్భంగా సుదర్శన యాగం నిర్వహిస్తున్నందున హాజరు కావాలన్నారు. ఈనెల 10న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సంతోషిమాత దేవాలయం వద్ద నుండి పురవీధుల గుండా కోలాటాలు భజన లతో రథోత్సవం జరుగుతుందని తెలిపారు. భక్తులఅధిక సంఖ్యలో హాజరై ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గుండా శ్రీనివాస్ బోనగిరి విజయకుమార్ అబ్బూరి వినోద్ కుమార్ గోపారపు రాజు పాల్గొన్నారు.

# కాటమయ్య కిట్లతో సంపూర్ణ రక్షణ

## - ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి



**హాలియా,మే9(ప్రజా జ్యోతి)** కల్లుగీత కార్మికులకు తాటి చెట్టు ఎక్కే సమయంలో కాటమయ్య కిట్లు ఎంతో రక్షణ కల్పిస్తాయని ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. శుక్రవారం హాలియా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని గీత కార్మికులకు ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి కాటమయ్య రక్షక కవచం కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాటమయ్య రక్షక కవచం కిట్ల వల్ల కల్లు గీత కార్మికులు చెట్ల పైకి వెళ్ళేటపడు ప్రమాదాల బారిన పడకుండా ఉంటారని వీటిని ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని దీనిని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కల్లు గీత కార్మిక సొసైటీ పరిధిలోని చెట్లపైకి ఎక్కే గీత కార్మికులందరినీ గుర్తించి వారికి రక్షక కవచ కిట్లను అందజేస్తామని తెలిపారు. కాటమయ్య రక్షక కవచ కిట్లను అందజేసిన గీత కార్మికులు వాటిని వినియోగిస్తున్నారా లేదా చూడాలని, ఈ కిట్ల వినియోగం వల్ల కలిగే లాభాలను ఎక్సైజ్ అధికారులు విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి వల్లబ్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్,కాకునూరి నారాయణ గౌడ్,భాస్కర్ నాయక్, పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్,రాజా రమేష్ యాదవ్,పిల్లి ఆంజనేయులు,నకిరెకంటి సైదులు మాదిగ ఎక్సైజ్ సిఐ కల్పన,ముంగి శివ మారయ్య, నర్సింగ్ విజయ్ కుమార్ గౌడ్ ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భీంరెడ్డి నర్సింంహ్మారెడ్డి ఆశయాలను సాధించాలి



**నాగారం మే 09 ప్రజా జ్యోతి.** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎంపీ, ఎమ్మెల్యే భీంరెడ్డి నర్సింంహ్మారెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బి ఎన్ స్మారక కమిటీ సామాజిక తెలంగాణ మహాసభ అధ్యక్షులు కొత్తగట్టు మల్లయ్య అన్నారు. భీంరెడ్డి నర్సింంహ్మారెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా ఎస్సారెస్పీ కాలువ ప్రక్కన ఉన్న బీఎన్ ఘాట్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భీంరెడ్డి నర్సింంహ్మారెడ్డి చరిత్ర తెరచిన పుస్తకమని తెలంగాణ సాయుధ పోరాటానికి అద్యుడని అన్నారు. భీంరెడ్డి నర్సింంహ్మారెడ్డి చరిత్రను బయటకు రాకుండా కొన్ని కుట్రలు జరిగాయని ఎమ్మెల్యేగా, ఎంపీగా పేదల కోసం పోరాడిన మహానీయుడు అని కొనియాడారు. భీంరెడ్డి నర్సింంహ్మారెడ్డి వర్ధంతి, జయంతి వేడుకలను పార్టీలకతీతంగా చేయాలని ఆయన చరిత్ర ప్రజలకు తెలిసేలా పుస్తకాలు ప్రచురించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎల్లంల యాదగిరి బూర్గుల ప్రభాకర్ బ్రహ్మం చేను శ్రీను శ్రీను పోరేల్ల లక్ష్మయ్య అబ్రహం మోషే జంపాల మల్లయ్య జేరిపోతుల యాదగిరి బాకీ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులను బలోపేతం చేద్దాం: చైర్ పర్సన్ తిరుపతమ్మ.



**నడిగూడెం, మే 9, ప్రజా జ్యోతి:** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు విద్యార్థులతల్లిదండ్రులు,ప్రజలు సహకరించాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో స్థానిక కొల్లు పాపయ్య జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించి చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లోనేనాణ్యమైన విద్య లభిస్తుందని ఎంతోమంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఉద్యోగ ఉపాధి రంగాలలో గొప్ప స్థాయిలో ఉన్నారన్నారు అనుభవమైన ఉపాధ్యాయులతో ఏమైనా వాతావరణం మంచి ఆహారంతో పాటు మంచి బోధన ఉచిత పాఠ్యపుస్తకాలు డ్రస్సులు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఎంతోమంది దాతలు భావితరాల భవిష్యత్తు కోసం విద్య కోసం భూమిని కేటాయించి అందరికీ విద్య అందే విధంగా చదువుతోనే మానవుడి మనుగడ సాధ్యమవుతుందని సంకల్పంతో భూమి కేటాయించి వారి దాతృత్వం చాటుకున్నారన్నారు ప్రైవేటు కన్నా ప్రభుత్వ పాఠశాల మిన్న అన్నారు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు పిల్లలను టీవీలకు సెల్లులకు దూరంగా ఉంచాలని మైనర్ యువకులకు వాహనాలు ఇవ్వద్దని తల్లిదండ్రులను కోరారు ఎప్పటికప్పుడు తల్లిదండ్రుల పర్యవేక్షణ పిల్లలపై ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హరి సింగ్, ఎంఈఓ ఉపేందర్ రావ్, కార్యదర్శి ఉమా ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్ ఉపాధ్యాయులు ఎం శోభన్ బాబు షేక్ మీరాజుద్దీన్ కత్తి వెంకటేశ్వర్లు ఎండి మౌలానా చారి బి వేంకటేశ్వర్లు హాహాల్య దేవి. స్థానికులు రియాజ్ ఉపతాల శ్రీను నాగ రాజు చారి గోపాల్ శ్రీకాంత్ విజయ్ దినేష్ వంశీ శ్రీను సమద్ లింగయ్య అర్జున్ పాల్గొన్నారు.

# రసాయనాల వాడకం తగ్గించాలి..



**హాలియా,మే9(ప్రజా జ్యోతి)** వ్యవసాయ పంట పొలాల్లో దిగుబడి కోసం రైతులు రసాయనాలు వాడకం తగ్గించాలని పోషకాలతో ఉన్న ఎరువులను ఉపయోగించాలని వ్యవసాయ పరిశోధనా కేంద్రం అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీ రమ్య, స్వాతి లు అన్నారు.రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాయుడుపాలెం గ్రామంలో కంప సాగర్ వ్యవసాయ పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పైరు ఎదుగుదలకు అధిక యూరియా వాడకాన్ని తగ్గించాలని తద్వారా పెట్టుబడి తగ్గుతుందని పేర్కొన్నారు. అవసరం మేరకే రసాయనాలను వాడాలని భూమితల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. పంట మార్పిడితో అధిక దిగుబడులు పొందవచ్చు అని పంట సాగు కోసం నీటి యాజమాన్య పద్ధతులు పాటించాలని కోరారు. చెట్లను పెంచడం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చు అని అన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సరిత,వ్యవసాయ రైతులు సర్దార్,చిరంజీవి, మోతిలాల్,లక్ష్మణ్,మల్లికార్జున్ రావు,అప్పారావు,మంద గౌతమ్ పలువురు మహిళా రైతులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడపడుచుకు కళ్యాణ లక్ష్మి ఒక వరం



**వలిగొండ మే09(ప్రజాజ్యోతి )** పేదింటి ఆడపడుచులకు కళ్యాణలక్ష్మి పథకం ఒక వరం లాంటిది అని స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని రైతువేదికలో మండల వ్యాప్తంగా మంజూరు అయినా 67 కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధి దారులకు పంపిణీ చేసి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా దేశంలో ఏ రాష్ట్రంలో లేని సన్న బియ్యం పథకాన్ని పేద ప్రజలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తుందని, ఈ ప్రాంత రైతుల చిరకాల స్వప్నం అయిన సాగు నీటి కాల్వలలో బునాదిగాని కాల్వకు 269 కోట్ల నిధులు కేటాయించి త్వరలో కాల్వ అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని అన్నారు. ప్రభుత్వం రైతులకు ఇక కాలంలో 2 లక్షల రుణమాఫీ చేసిందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందని, మహిళలు కళ్యాణ లక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.

**ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించేది లేదు**

ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలనుండి రైస్ మిల్లులకు సరఫరా చేస్తున్న ధాన్యంలో రైస్ మిల్లు యజమానులు రైతులను ఇబ్బందులకు గురి చేస్తూ ధాన్యం నాణ్యత, తడుసిందని, తాలు సాకుతో బస్తాకు 4 కిలోల నుండి 6 కిలోల వరకు కటింగులు పెట్టి దిగుమతులు చేసుకుంటున్నారని స్థానిక ఎమ్మెల్యేకు రైతులు సమాచారం ఇవ్వడంతో మండలంలోని వెల్వర్తి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దని మిల్లు యజమానులకు సూచించారు. ధాన్యం కొనుగోళ్లలో అధికారులు నిర్లక్ష్యం వహించొద్దని, లారీల కొరత, హమాలీల కొరత, గన్నీ బ్యాగుల కొరత తీర్చి కొనుగోళ్లు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ భీమా నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, మాజీ ఎంపీపీ నూతి రమేష్, తుమ్మల యుగందర్ రెడ్డి, బద్దం సంజీవ రెడ్డి, చెరుకు శివ్వయ్య, పలుసం సతీష్, బొల్ల శ్రీనివాస్, బెలిద నాగేశ్వర్, నోముల మల్లేష్, చిలుకూరి సత్తిరెడ్డి, బత్తిని సహదేవ, గుండు దానయ్య, కంకల కిష్టయ్య, కొండూరు సాయి, పౌరసరఫరాలశాఖ అధికారులు హరికృష్ణ, రోజా రాణి, సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ సుందరిమణులను ఘనంగా స్వాగతించేలా పోచంపల్లిలో ఏర్పాట్లు

**- జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**- ఏర్పాట్లను పర్యవేక్షించిన అధికార యంత్రాంగం**







**భూదాన్ పోచంపల్లి, మే 09 (ప్రజాజ్యోతి)** ఈనెల 15వ తేదీ సాయంత్రం ప్రపంచ సుందరి మణులు భూదాన్ పోచంపల్లిలోని టూరిజం పార్క్ చేనేత వస్త్ర పరిశ్రమ మ్యూజియంను తిలకించేందుకు పర్యటించనున్న నేపథ్యంలో శుక్రవారం రోజున రాష్ట్ర సంచాలకులు ఐఏఎస్ డాక్టర్ లక్ష్మి డిసిపి ఆకాంక్ష్ యాదవ్ అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వీరారెడ్డి లతో కలిసి ఏర్పాట్లను కలెక్టర్ పర్యవేక్షించి సంబంధిత అధికారులతో ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రపంచ ప్రఖ్యాత చేనేత గ్రామంగా యునెస్కో గురింపు పొందినందున, ఇక్కడి సంస్కృతి సంప్రదాయాలతో మ్యూజియంను పచ్చదనంతో పూలమొక్కలతో అందంగా తీర్చిదిద్దుతామన్నారు. మ్యూజియంలో చూపరులను ఆకర్షించేలా చేనేత వస్త్రాల అందమైన ఫోటోలు ఏర్పాటు చేస్తామన్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను పుణికి పుచ్చుకున్న చేనేత వస్త్ర పరిశ్రమ ప్రపంచవ్యాప్తంగా ఆదరణ చురగొంటున్న తరుణంలో భూదాన్ పోచంపల్లి చేనేత పరిశ్రమ ఇకపై మరింతగా విశ్వ వ్యాప్తం కానున్నదని, విశ్వసుందరి మణులను సాదరంగా ఆహ్వానించేందుకు అందుకు తగినట్లుగా మర్యాదగా హుందాగా ప్రవర్తించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా ముందుగా కోలాటంతో స్వాగతం పలుకుతామన్నారు. అనంతరం వివిధ స్టాల్స్ తో ఇక్కత్ ప్రాముఖ్యతను వివరిస్తూ సింగిల్ ఇక్కత్, డబల్ ఇక్కత్ లను తెలియజేస్తామని వారు కూడా వీక్షించనున్నట్లు తెలిపారు. అనంతరం పోచంపల్లి మున్సిపాలిటీ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని, చెత్త చెదారం తొలగించాలని మున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. అహ్లాదం ఉట్టిపడేలా స్వాగత ద్వారంగా పోచంపల్లి నిలవాలని, సంప్రదాయ సిద్ధమైన ఆర్చీలతో, రంగవల్లులతో, ముగ్గులతో, స్వాగత తోరణాల తో పట్టణం అందంగా, విద్యుత్ దీపాలంకరణ చేయాలన్నారు. విద్యుత్ శాఖ, ఫైర్ స్టేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, వైద్యశాఖ అధికారులు అందుబాటులో ఉండాలని పోచంపల్లి లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి విస్తృత వైద్య సేవలందించాలన్నారు. మున్సిపల్ అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని తెలిపారు. పోలీస్ శాఖ అధికారులు భద్రత దృష్టిలో ఉంచుకొని బందోబస్తు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వీరారెడ్డి, జడ్పీ సీఈవో శోభారాణి, టూరిజం కార్పొరేషన్ జనరల్ మేనేజర్ ఉపేందర్ రెడ్డి చౌటుప్పల ఆర్డీవో శేఖర్ రెడ్డి ఏసీపీలు జిల్లా అధికారులు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ కి అంతరాయం

**నాగారం మే 09 ప్రజా జ్యోతి.** మండల పరిధిలో నాగారం 33/11 కేవీ సబ్ స్టేషన్ మరియు ఫణిగిరి 33/11కేవీ సబ్ స్టేషన్ పరిధిలోని అత్యవసర విద్యుత్ మరమ్మత్తుల నిమిత్తం నాగారం వర్ధమానుకోట డి కొత్తపల్లి నర్సింహులగూడెం మాచిరెడ్డిపల్లి ఈటూరు ఫణిగిరి మామిడిపల్లి అనంతారం మాలిపురం గ్రామాలకు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏఈ మహేంద్ర నాద్ తెలిపారు. విద్యుత్ మరమ్మత్తుల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# శ్రీ మత్స్యగిరి లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**వలిగొండ మే09(ప్రజాజ్యోతి** మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శుక్రవారం పాకిస్థాన్ ఉగ్ర మూకల పై భారత సైనికులు చేపట్టిన ఆపరేషన్ సిందూర్ లో దైర్యంగా పోరాడుతున్న సైన్యానికి మద్దతుగా, తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, ఆలయ కార్యనిర్వహణ అధికారి మోహన బాబు, అర్చకులు, సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు

# భీమిరెడ్డి నరసింహారెడ్డి 17వ వర్ధంతి సభ



**సూర్యాపేట టౌన్,మే 09(ప్రజాజ్యోతి):**పోరాటాల వీరుడు భీమిరెడ్డి నరసింహారెడ్డి అని ఎం సిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న అన్నారు. శుక్రవారం ఆ సంఘం జిల్లా కార్యదర్శి నజీర్ అధ్యక్షతన 17వ వర్ధంతి సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. శ్రీరామ్ సాగర్ రెండవ దశ సాధన కొరకు కృషి చేసిన మహనీయుడు అని కొనియాడారు. తుంగతుర్తి మండలం కరిరాల కొత్తగూడెం గ్రామంలో ధనిక భూస్వామ్య కుటుంబంలో జన్మించిన బి. యన్ రెడ్డి చిన్న వయసులో ఎర్రజెండా చేతబట్టి పేద ప్రజల కోసం పోరాటం చేశారని రెండుసార్లు ఎమ్మెల్యేగా మూడుసార్లు ఎంపీగా ప్రజలు గెలిపించుకున్నారని పార్లమెంట్ అసెంబ్లీలలో ప్రజల కోసం నిత్యం పోరాటాలు నిర్వహించే వారిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మస్కుల మట్టయ్య పార్టీ నల్లగొండ జిల్లా కార్యదర్శి వస్కల సైదమ్మ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఏపూరి సోమన్న పార్టీ పట్టణ కార్యదర్శి నక్క శ్రీనివాస్ పట్టణ నాయకులు లింగంపల్లి రాజు ఓంకార్ సోమ గాని వెంకన్న పవన్ కుమార్ సతీష్ కనుకు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# వీర జవాన్ మురళీ నాయక్ కు ఘన నివాళి



**సూర్యాపేట టౌన్,మే 09(ప్రజాజ్యోతి ):** బంజారా ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద భారత్ పాకిస్తాన్ మధ్య సరిహద్దుల్లో సాగుతున్న భీకర పోరులో వీరమరణం పొందిన వీర జవాన్ మురళీ నాయక్ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ దేశ రక్షణలో వీర జవాన్ మురళీ నాయక్ ప్రాణ త్యాగం మరువలేనిదని అన్నారు. దేశ సరిహద్దులో దేశ రక్షణకై ఆయన చూపిన ధైర్య సాహసాలు గర్వకారణమని కొనియాడారు. వీర జవాన్ మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధారావత్ మోతిలాల్ నాయక్, జీ. మోతీలాల్ నాయక్, సైదా నాయక్, లింగా నాయక్, మంగ్తా నాయక్, మంగ్యా నాయక్, రాములు నాయక్, శ్రవణ్ నాయక్, దశరథ నాయక్, బిక్షం నాయక్, సేవ్యా నాయక్, దస్రు నాయక్, రాందాస్ నాయక్, రవీందర్ నాయక్, వాసు, దిలీప్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జూలూరు పీఏసీఎస్ సీఈఓను సస్పెండ్ చేసిన కలెక్టర్

**- జిల్లాలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు**
**- జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



**భూదాన్ పోచంపల్లి, మే 09 (ప్రజాజ్యోతి)** జిల్లాలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు. శుక్రవారం రోజున మండలంలోని జూలూరు గ్రామ పరిధిలోని అలీనగర్ పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హమాలీలను కూడా ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. నిర్లక్ష్యంగా ఉన్న సీఈఓ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సీఈఓను సస్పెండ్ చేశారు. ధాన్యం తేమ శాతం వచ్చిన తరువాత కూడా ధాన్యాన్ని కంట వేసి లోడింగ్ చేసి రైస్ మిల్లులకు వెంటనే తరలించాలని సూచించారు. అలాగే రైతులతో నేరుగా మాట్లాడి రైతులకు ఎక్కడ ఇబ్బంది రానివ్వమని సూచించారు. ప్రతి సెంటర్ లో రైతులకు త్రాగునీరు మరియు రైతులు ఉండడానికి టెంట్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు రైతులు పాల్గొన్నారు.

# రైతులకి ఇబ్బంది కలిగిస్తే అధికారులను క్షమించేది లేదు

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**




**ఆత్మకూర్ (ఎస్),మే 09(ప్రజాజ్యోతి):** ఆత్మకూర్ (ఎస్) మండలం నెర్మికల్ గ్రామ రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 75 లో నిమ్మల భారతమ్మకి చెందిన 5 ఎకరాల భూ వివాదానికి సంబంధించి కలెక్టర్ కి పిర్యాదు చేయగా విచారణ కొరకు అదనపు కలెక్టర్ పి.రాంబాబుని నియమించారు. ఇట్టి విషయమై అదనపు కలెక్టర్ విచారించగా తహసిల్దార్ కార్యాలయం లో పనిచేసిన నాయిబ్ తాసిల్దార్,గిర్దావార్,సీనియర్ అసిస్టెంట్లు తప్పు చేసినట్లు రుజువైనదని తదుపరి నివేదిక కలెక్టర్ కి సమర్పించారు. జరిగిన ఘటనపై తప్పు చేసిన అధికారులపై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ శుక్రవారం చర్యలు తీసుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. అప్పటి నాయిబ్ తహసిల్దార్ హరిచంద్ర ప్రసాద్,గిర్దావార్ కే రమేష్ ని సస్పెండ్ చేసినట్లుగా కలెక్టర్ తెలిపారు. గతంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేసిన పి.ఇంద్ర కుమార్ బదిలీపై యాదాద్రి భువనగిరి జిల్లాకు వెళ్లినందున అతనిని సస్పెండ్ చేయవలసిందిగా సీసీఎల్ఏకు సిఫారసు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అప్పటి తహసిల్దార్ జి.వినోద్ కుమార్ పై శాఖపరమైన చర్యలు తీసుకొనుటకు ఛార్జ్ మెమో జారీ చేస్తూ సీసీఎల్ఏకు పంపటం జరిగిందని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో అధికారులు విధి నిర్వహణలో రైతులకు ఇబ్బంది కల్గిస్తే క్షమించేది లేదని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

# భీంరెడ్డి నర్సింహా రెడ్డి పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి...!

**- వర్ధంతి సభలో నాయకులు**

**మిర్యాలగూడ, మే 09,( ప్రజాజ్యోతి ):-** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, మిర్యాలగూడ మాజీ ఎంపి, పొలిట్ బ్యూరో సభ్యుడు భీమిరెడ్డి నరసింహారెడ్డి 17వ వర్ధంతి సభ ధీరావత్ మోహన్ నాయక్ అధ్యక్షతన మిర్యాలగూడ రామచంద్రగూడెం వై జంక్షన్ లో వున్న ఆయన విగ్రహం వద్ద శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సి పి ఐ ఎం యూ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి కాశి మాట్లాడుతూ భీమిరెడ్డి నరసింహారెడ్డి భూమి, భుక్తి, పీడిత ప్రజల విముక్తి కోసం జరిగిన మహత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఆయుధం చేత పట్టుకుని ఉద్యమాన్ని నడిపిన నాయకులలో ఒకరన్నారు. నేటి సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం కరివిరాల కొత్తగూడెంలో భూస్వామ్య కుటుంబంలో పుట్టిన ఆయన రైతాంగ ఉద్యమం వైపు ఆకర్షితుడైనరన్నారు. సాయుధ పోరాటం సందర్భంగా 3,000 గ్రామాలలో గ్రామ రాజ్యాలు ఏర్పాటు చేసి పది లక్షల ఎకరాల భూమిని ఎర్రజెండా నాయకత్వంలో పంచినారన్నారు. కమ్యూనిస్టు పార్టీ స్ఫూర్తితో ఎర్రజెండా నీడన గ్రామాలలో గ్రామ రక్షదళాలు ఏర్పాటు చేసి శత్రుమూకలను ఎదిరించిన నాయకుడు బిఎన్ అని అన్నారు. 1947 స్వాతంత్రం వచ్చిన తర్వాత నిజాం సైన్యాలతో అటు యూనియన్ సైన్యాలతో తలపడవలసి వచ్చిందన్నారు. సాయుధ దళాలను మైదాన ప్రాంతాల నుండి అడవి ప్రాంతాలకు మలిపి గోదావరి పరివాహక ప్రాంతంలో నది రెండు వైపులా సుమారు 200 గ్రామాలలో ఉద్యమాన్ని విస్తరింపజేసిన




బిఎన్ అని అన్నారు. మిర్యాలగూడ పార్లమెంటు సభ్యుడిగా ఉన్న సమయంలో కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడి బీబీనగర్–నడికుడి రైలు మార్గాన్ని ఏర్పాటు చేయించిన ఘనత బీఎన్ కె ఉన్నదన్నారు. ప్రజల హక్కులపై సమస్యలపై చట్టసభలలో తన గళాన్ని వినిపించిన గొప్ప నాయకుడు భీమిరెడ్డి నరసింహారెడ్డి అన్నారు. బిఎన్ ఆశయ సాధన కోసం తెలంగాణ ప్రజలంతా ఎర్రజెండా పట్టుకొని ముందుకు నడవాలనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భరత్, లాలునాయక్, మల్లేష్, రవీందర్, మౌనిక, ఉప్పలమ్మ, గురవయ్య, కమలమ్మ, సైదా నాయక్, జ్యోతి, యాదమ్మ, శారద, నాగరాజు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**గుండాల, మే 9(ప్రజా జ్యోతి)** గుండాల మండలం లోని 1981-82 సంవత్సరంలో సీతారాంపురం ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పూర్తయి 44 సంవత్సరాల తరువాత పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. వారు గత స్మృతులనుపదవ తరగతి చదువుతున్న రోజులనుజ్ఞాపకం చేసుకున్నారు. ఇందులో భాగంగా ప్రముఖ న్యాయవాది ఎంఏ రహీం మాట్లాడుతూ ఈ పాఠశాలలో చదువుకున్న వాళ్ళందరూ ఎక్కడెక్కడో స్థిర పడ్డారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి మంచి గుర్తింపు ఉంటదని తోటి వారి కి సహాయపడి చదువుకున్న పాఠశాలకు ఆర్థికంగా సహకారాలు అందించాలని అన్నారు. చదువు చెప్పిన ఉపాధ్యాయులను శాలువా, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలోఉపాధ్యాయులు దీపక్ రెడ్డి, పి ఈ టి దయాకర్ రెడ్డి, స్థానిక ఉపాధ్యాయుడు గిరి వర్ధన్, బండ సోమయ్య, మల్లారెడ్డి, నర్సిరెడ్డి, సోమిరెడ్డి, మల్లేష్, నరేందర్, బక్కయ్య, పాండు, మహేశ్వరి, విమల, తదితరులు పాల్గొన్నారు.




# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**- కొనుగోలు కేంద్రం నిర్వాహకులను అభినందించిన కలెక్టర్**



**నాంపల్లి,మే,09(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, పెద్దాపురంలో డిఆర్డిఏ ఆధ్వర్యంలో ఐకెపి సెంటర్ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రంలో సిబ్బందిని, రైతులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాలకు సమయానికి లారీలు రాకపోవడంపై గమనించి ప్రతిరోజు ఐదు లారీలు ఏర్పాటు చేయాలని జిల్లా పౌరసరఫరాల మేనేజర్ హరీష్ ని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి వడ్ల గింజను కొనుగోలు చేస్తామని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం కల్పించే మద్దతు ధర రైతులు పొందాలని తెలిపారు. సన్న, దొడ్డు రకం వరి ధాన్యం నిబంధనల మేరకు కొనుగోలు చేయాలని తెలిపారు. రైతుల నుండి వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయలన్నారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాలన్నారు. మధ్య దళారులు ధాన్యాన్ని తీసుకొస్తే ఎట్టి పరిస్థితులలో ధాన్యాన్ని తీసుకోవద్దని కేంద్రం ఇన్చార్జిలను ఆదేశించారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యం మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు వేగవంతం చేస్తున్నందుకు సమైక్య మండల అధ్యక్షురాలు ఇందిరా ని కలెక్టర్ అభినందించారు. రైతులు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ,చండూర్ ఆర్డీవో శ్రీదేవి, నాంపల్లి తహశీల్దార్ గూగులోత్ దేవా సింగ్, పిఏసిఎస్ చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి, సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత సమ్మర్ క్యాంపులు ప్రారంభం: ఎంఈఓ ఛత్రు నాయక్

**గరిడేపల్లి,మే 09(ప్రజా జ్యోతి):** ఉచిత సమ్మర్ క్యాంపులను సూర్యాపేట జిల్లా గరిడేపల్లి, పొనుగోడు,కీతవారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలలో ప్రారంభించినట్లు ఎంఈఓ ఛత్రు నాయక్ తెలిపారు. ఈ 15 రోజులు ప్రతిరోజు 8 గంటల నుండి 11 గంటల వరకు నిర్వహిస్తామని, ఈ సమ్మర్ క్యాంపులో వివిధ కీడా అంశాలలో (క్యారం,చెస్, స్కిప్పింగు,వాలీబాల్,డాన్స్, యోగ మొదలైన) శిక్షణ ఇస్తామని,పౌష్టికాహారము అందిస్తామని విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇప్పటికీ 60 మంది విద్యార్థులు క్యాంప్లో ఉన్నట్టు తెలిపారు. ఈ క్యాంపులో ఇన్స్ట్రక్టర్ కే.ధనమ్మ, అంబేద్కర్,బాబు, సిఆర్పిలు రామకృష్ణ,అశోక్ కుమార్, వెంకటేశ్వర్లు,రాములు,ఉమా, పీఈటి రాంప్రసాద్,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# ధాన్యం మిల్లులకి త్వరగా తరలించాలి

## -జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 09(ప్రజాజ్యోతి):** కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం త్వరగా మిల్లులకు తరలించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు పేర్కొన్నారు.శుక్రవారం సూర్యాపేట మండలంలోని రాయినిగూడెం 2,టేకుమట్ల 2 మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు సందర్శించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు రాయినిగూడెం 2 నుండి 4743.20 క్వింటాల ధాన్యం,టేకుమట్ల 2 కొనుగోలు కేంద్రం నుండి 6948.8 క్వింటాలు ధాన్యం తరలించడం జరిగిందని తెలిపారు.రైతులు తాలు లేకుండా శుభ్రమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకి తీసుకోనిరావాలని తేమ శాతం 17రాగానే సీరియల్ ప్రకారం కాంట వేసి మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు.గాలి దుమ్ము,ఆకాల వర్షాలు పడుతున్నందున వడ్లు తడవకుండా టార్పాలిన్ పట్టాలు అందుబాటులో ఉంచుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో కేంద్ర ఇన్చార్జిలు గౌతమి,ఫణిమా,సరిత తదితరులు పాల్గొన్నారు.

# దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

## సమ్మెను విజయవంతం చేయాలి

## అల్ ఇండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్, సిఐటియు కేంద్ర కమిటి సభ్యులు కల్లూరి మల్లేశం




**భూదాన్ పోచంపల్లి, మే 09 (ప్రజాజ్యోతి)** రోడ్ ప్రమాదాలు తగ్గాలంటే డ్రైవర్ లను కఠినంగా శిక్షించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన హిట్ అండ్ రన్ బి.ఎన్. ఎస్ సెక్షన్ 106(1(2)లను రద్దు చేయాలని అల్ ఇండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్, సిఐటియు కేంద్ర కమిటి సభ్యులు కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో శుక్రవారం రోజున పోచంపల్లి లైట్ మోటార్స్ వెహికల్స్ యూనియన్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. కల్లూరి మల్లేశం మాట్లాడుతూ రవాణా రంగ కార్మికులు నిత్యం ప్రమాదాలకు గురౌతున్నారని,కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతున్నాయని కార్మికులను అదుకోవడం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రోడ్ ప్రమాదాలలో మరణించిన,గాయపడిన ప్రమాద బీమా కంపనీల ద్వారా గతంలో బీమా వచ్చేదని నేడు బీమా పై కేంద్రం సిలింగ్ పెట్టి డ్రైవర్ లపైన ఫెనాల్టీ ఏడు లక్షల రూపాయలని వేసి కార్మికుల కు నష్టం చేసే నూతన మోటారు వాహన చట్టం-2019 ని సవరించాలని, కార్మిక హక్కులను కాలరాసే , పని గంటలు పెంచే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఇతర కార్మిక డిమాండ్స్ పై మే 20 న జరిగే దేశవ్యాపిత సమ్మెలో ట్రాన్స్ పోర్ట్ కార్మికులు ,సంఘటిత , అసంఘటిత , స్కీమ్ వర్కర్స్, అన్ని రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు, ట్రాన్పోర్ట్ యూనియన్ కొండ మల్లారెడ్డి,చెక్క స్వామి, గంగాపురం శ్రవణ్, సూరేపల్లి రజినీకాంత్, కొండమడుగు స్వామి, పాండు, మహేష్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# బాల ఉగ్రనరసింహ స్వామి కటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

## -నలజాల శ్రీనివాసరావు

## -స్వామివారిసన్నిధిలో భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం



**కోదాడ టౌన్ ,మే 9 ( ప్రజా జ్యోతి):** కోదాడమండల పరిధిలోని ఎర్రవరం గ్రామంలో వేంచేసియున్న బాల ఉగ్ర నరసింహ స్వామి కటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఎర్రవరం పిఎసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు అన్నారు తన కుమార్తె అమెరికాలో ఉన్నత చదువులు పూర్తి చేసుకుని ఉద్యోగం సాధించిన సందర్భంగా శుక్రవారం బాల ఉగ్ర నరసింహ స్వామి దేవాలయంలో పదివేల మంది భక్తులకు శ్రీనివాసరావు కృపామణి దంపతుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి కృపతో తన కూతురు అమెరికాలో ఉన్నత చదువులు పూర్తిచేసుకుని మంచి ఉద్యోగాన్ని సాధించిందని ఆయన కృపా కటాక్షాలు దీవెనలు తమ కుటుంబం కోదాడ ప్రాంత ప్రజలు మీద ఉండాలని తెలిపారు ఈ అన్నదానకార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ నలజాల జగన్నాథం, జవాజీ నాగేశ్వరరావు. రావుల వెంకటేశ్వర్లు. నలజాల కొండలు కోదాడ మాజీ వార్డు కౌన్సిలర్ కర్రీ శివా సుబ్బారావు సాతులూరి భాస్కరరావు ,సుదర్శన్ రావు, భక్తులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు అనంతరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీనివాసరావు కృపామణి దంపతులను ఘనంగా శాలువులతో సన్మానించి స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు.

# అసంఘటిత కార్మికుల న్యాయ విజ్ఞాన సదస్సుకు కార్మికులు హాజరు కావాలి

## -యాదాద్రి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాధవిలత యాదాద్రి భువనగిరి



**భువనగిరి,మే 9 (ప్రజాజ్యోతి)** అసంఘటిత కార్మికుల విజ్ఞాన సదస్సును జయప్రదం చేయాలని న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి వి,మాధవి లత భువనగిరి సహాయ కార్మిక శాఖ అధికారి సయ్యద్ మోహినుద్దిన్,తో సమావేశం నిర్వహించి మే,నెల 20వ తేదీన కోర్టు,ఆవరణలో అసంఘటిత కార్మికులకు న్యాయవిజ్ఞాన సదస్సును మరియు వైద్య శిబిరాన్ని నిర్వహించుటకు మరియు ఈ కార్యక్రమ నిర్వహణకు తగు చర్యలు తీసుకొనుటకు సూచనలు,చేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ కు లేఖ రాస్తు సహాయక కార్మిక అధికారికి అందజేశారు. ఇందుమూలంగా న్యాయ మూర్తి మాట్లాడుతూ అసంఘటిత,కార్మికులకున్న కార్మిక చట్టాల హక్కులు రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాల పథకాల లబ్ది మొదలగు అంశాల పై మరియు అసంఘటిత కార్మికులకు కార్మిక గుర్తింపు కార్డులను తీసుకొని తద్వారా వచ్చే ప్రభుత్వ రాష్ట్ర ప్రభుత్వ కేంద్ర ప్రభుత్వ,పథకాలు పథకాల లబ్ధిని పొందాలని తెలియ జేస్తూ,ఇదే నెల 20వ తేదీ నాడు నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సుకుఅసంఘటిత మరియు,ఇతర కార్మికులు అందరూ హాజరు అయ్యి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# పారదర్శకంగా కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు



**గరిడేపల్లి,మే 09(ప్రజా జ్యోతి):** పారదర్శకంగా భూ భారతి రెవెన్యూ సదస్సులు కొనసాగుతున్నట్లు ఆర్డీవో శ్రీనివాసులు తెలిపారు. భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలో శుక్రవారం సర్వారం, పోనుగోడు రెవెన్యూ గ్రామాలలో జరుగుతున్న సదస్సులను ఆయన పరిశీలించారు.రైతులు భూ సమస్యలపై ఆధారాలతో సహా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.పోనుగోడు లో 321 సర్వారం లో 120 దరఖాస్తులు వచ్చాయని ఎక్కువగా సాదా బైనాము,మిస్సింగ్ సర్వే నెంబర్ ల మీద దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తహాశీల్దారు బండ కవిత తెలిపారు.ఈ సదస్సులలో డిఏఓ రాజేందర్, డిప్యూటీ తహాసిల్దార్ స్రవంతి, తబ్రేజ్,ఆర్ఐ లు ప్రవీణ్, రాంబాబు,జూనియర్ అసిస్టెంట్ జాన్ ఖాన్,రెవెన్యూ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఎస్ఐ కి వీడ్కోలు సన్మానం



**గరిడేపల్లి,మే 09(ప్రజా జ్యోతి):** గరిడేపల్లి పోలీస్ స్టేషన్ నుండి నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ కి బదిలీ అయిన ఏఎస్ఐ బానోతు రాములు నాయక్ ని శుక్రవారం ఎస్ఐ చలికంటి నరేష్ ఆధ్వర్యంలో పూలమాలలు శాలులతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎస్సై నరేష్ మాట్లాడుతూ రాములు నాయక్ క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఎస్సై సురేష్ రెడ్డి,రైటర్ లింగయ్య,నగేష్,ప్రవీణ్, విద్యాసాగర్,అవినాష్, బాలకృష్ణ,వీరాంజనేయులు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు హెల్త్ కార్డులు వెంటనే ఇవ్వాలి

## -గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న మోతే మండలం ప్రజా దర్బార్ రిపోర్టర్ గట్టిగుండ్ల రామును పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన టీఎస్ జేఏ నాయకులు

## -అనంతరం మాట్లాడిన రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి



**మోతె మే 9(ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డులు హెల్త్ కార్డులు వెంటనే ఇవ్వాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి ప్రభుత్వాన్ని కోరారు. అర్హులైనప్పటికిని ప్రభుత్వం అక్రిడేషన్ కార్డులు హెల్త్ కార్డులు ఇవ్వకపోవడంతో ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న జర్నలిస్టులు ఆర్థిక ఇబ్బందులు ఉండడంతో ఆరోగ్యాలు బాగు చేసుకునే పరిస్థితి లేక ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవాలంటే నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గత కొద్ది రోజులుగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న మోతే మండలం ప్రజా దర్బార్ తెలుగు దినపత్రిక రిపోర్టర్ గట్టిగుండ్ల రామును శుక్రవారం అసోసియేషన్ నాయకులతో కలిసి పరామర్శించి అనంతరం యాదగిరి మాట్లాడారు. అహర్నిశలు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ఎలాంటి రాబడి లేకుండా ఉచిత ప్రజాసేవ ప్రభుత్వ సేవ చేస్తున్న జర్నలిస్టులను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని తాము ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. అక్రిడేషన్లు ఇచ్చే గడువు సంవత్సరకాలం క్రితమే పూర్తి అయినప్పటికిని ఇంకా కొత్త అక్రిడేషన్ కార్డులు ఇవ్వకపోవడం విచారకరమన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దుర్గం బాలు రాష్ట్ర సహాయ కార్యదర్శి చిలుకల చిరంజీవి మోతే మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు క్యూ న్యూస్ రిపోర్టర్ ఏర్పుల సాయి కృష్ణ ఉపాధ్యక్షుడు ప్రజా జ్యోతి రిపోర్టర్ గురజాల వెంకన్న సిరివెన్నెల రిపోర్టర్ మండల సహాయ కార్యదర్శి దారమళ్ళ ఎలీషా తదితరులు పాల్గొన్నారు